## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.19.09.2018.**

## రెండు జేబు దొంగతనం కేసులలో నిందితులకు 6 నెలల జైలు శిక్ష మరియు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన రెండు క్రైం నెం.571/2012 మరియు 676/2012 సెక్షన్ 379 ఐ.పి.సి.** కేసులో నిందితులైన గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, సీతానగరంకు చెందిన 1) సముద్రాల కృష్ణ(32), 2) మానుపాటి సన్నీ బాబు(27)లపై ది.19.09.2018న 2వ అదనపు ఛీస్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం నేరం రుజువైనందున నిందితులకు రెండు కేసులలో 6 నెలలు చొప్పున జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని పండిట్ నెహ్రూబస్టాండ్‌లో ది.29.10.2012వ తేది గవర్నర్‌పేటకు చెందిన గుంపెన రామ చంద్ర విశాల్ (55) అను అతను కొండపల్లి వెళ్ళుటకు ఉదయం 08.30 గంటలకు కొండపల్లి సిటీ బస్సు ఎక్కుతుండగా తన జేబులోని రూ.36,000 నగదును పై నిందితుడు దొంగిలించడం జరిగింది.

రెండవ కేసులో కర్నూల్ జిల్లా, వెల్దుర్తి మండలంకు చెందిన గుల్లా సుధాకర్(33)అను అతను మరియు తన స్నేహితులు అయిన రామ కృష్ణ, ఎమ్.రామకృష్ణ ముగ్గురు కలసి ది.2.09.2012వ తేది లారీలో ఉల్లిపాయిలు వేసుకుని పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం వెళ్ళి ఉల్లిపాయిలను అమ్మి తిరికి ది.10.09.2012వ తేది తిరిగి కర్నూలు వచ్చుటకు తాడేపల్లి గూడెం నుండి బయలుదేరి విజయవాడ బస్టాండ్ 29వ ఫ్లాట్ ఫారమ్ దగ్గర వీరు ముగ్గురు కూర్చుని ఉండగా పై నిందితుడు వారికి అనుమానం రాకుండ సుధాకర్ నిక్కర్ జేబులో ఉన్నటువంటి రూ.31,000 నగదును దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీస్‌వారికి పంపగా సిసిఎస్ వారు దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితులైన గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, సీతానగరంకు చెందిన 1) సముద్రాల కృష్ణ(32), 2) మానుపాటి సన్నీ బాబు(27)లను ది.31.10.2012న అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా 10 మంది సాక్షులను విచారించి నేరం రుజువుకావడంతో ఏపిపి శ్రీమతి ఆర్.గీత గారి వాదనల మేరకు, 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరీ గారు ది.19.09.2018న నిందితులకు రెండు కేసులలో 6 నెలలు చొప్పున జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---